**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.16.11.2017.**

**<u>ఆటో డ్రైవర్ ముసుగులో రాత్రి సమయంలో దోపిడీలకు పాల్పడిన ముఠా అరెస్ట్</u>**

***సుమారు రూ.30 వేల విలువైన సొత్తు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేసి, పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.12.11.2017న విజయవాడ సి.సి.యస్ పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ పాత బస్‌స్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో పట్టుబడిన నలుగురు నిందితులు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రయాణీకులను ఆటోల్లో ఎక్కించుకుని దోపిడీలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో వీరిని అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి ఐదు సెల్‌ఫోన్‌లు, రూ.15 వేల నగదు మొత్తం కలిపి రూ.30 వేల విలువైన చోరీ సొత్తు మరియు నేరాలకు ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>**

1) క్రొత్త రాజీవ్‌నగర్‌కు చెందిన యండ్రపల్లి రాము (20)
2) యనమలకుదురుకు చెందిన నగిడి శ్రీను (19)
3) రైల్వేస్టేషన్ పరిసరాల్లో సంచరించే కత్తుల వెంకటేష్ (22)
4) రైల్వేస్టేషన్ పరిసరాల్లో సంచరించే జామిలి శివ (23)

**<u>నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు :</u>**

⇨ 5 సెల్‌ఫోన్‌లు
⇨ రూ.15 వేల నగదు
⇨ నేరానికి ఉపయోగించిన ఆటో

**<u>నిందితులు చేసిన నేరాల వివరాలు :</u>**

| | |
|---|---|
| కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో | -3 |
| ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో | -1 |
| గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో | -2 |
| పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో | -1 |

చెడు వ్యసనాలకు అలవాటుపడి తేలిగ్గా డబ్బు సంపాదించేందుకు నేరాలను మార్గంగా ఎంచుకున్న పట్టుబడిన నలుగురు నిందితులు కలసి ఒక ముఠా ఏర్పడ్డారు. రాత్రి సమయాల్లో అందరూ కలసి రాముకు చెందిన ఆటోలో తిరుగుతూ ఒంటరిగా ఉన్న ప్రయాణీకులను గమనించి వారిని తమ ఆటోలో ఎక్కించుకుంటారు. ప్రయాణీకుడు వెళ్ళాల్సిన మార్గంలో కాకుండా, ఇతర మార్గంలో ఆటోను పోనిచ్చి అనుమానం కలిగిన ప్రయాణీకుడికి షాట్‌కట్ మార్గమని నమ్మిస్తారు. అనంతరం జనసంచారం లేని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్ళి, ప్రయాణీకుడిని బెదిరించి, కొట్టి అతని వద్ద నుండి నగదు ఇతర సొత్తును దోపిడీ చేసి ఆటోలో వెళ్ళిపోతారు. ఈ క్రమంలో గత 10 నెలల కాలం నుండి విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూబస్ స్టాండ్ వద్ద, గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద, తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద, పాత ప్రభుత్వ వైద్యశాల సమీపంలో, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి లోబ్రిడ్జి వద్ద, వినాయకుడి గుడి సమీపంలో, పటమట పోలీస్‌స్టేషన్ పరిధి బెంజ్‌సర్కిల్, గురునానక్ కాలనీ, రమేష్ హాస్పటల్ జంక్షన్ వద్ద ఒంటరిగా ఉన్న ప్రయాణీకులను ఆటోలో ఎక్కించుకుని వారిని నిర్మనుష్య ప్రదేశాలకు తీసుకువెళ్ళి దోపిడీలకు పాల్పడ్డారు.

నిందితుల గురించి సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో నిఘా ఏర్పాటు చేసి, ముఠాల్లో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --